జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

శుక్రవారం, ఏప్రిల్ 12, 2024 పేజీలు : 11

## కొత్త ఓటరు నమోదుకు మరో అవకాశం



- ఈనెల 25 వరకు కొత్తగా పేరు నమోదు చేసుకోవచ్చు
- జిల్లాలో 18 ఏళ్లు నిండిన వారికి అవకాశం
- ఈనెల 25న తుది ఓటరు జాబితా విడుదలకు కసరత్తు

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) : లోక్ సభ ఎన్నికలకు అధికారులు సమాయత్తమవుతున్నారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికలు మే 13న జరుగనున్నాయి. ఈ తరుణంలో నూతన ఓటు నమోదు, జాబితాలో మార్పులకు ఎన్నికల సంఘం ఈ నెల 25 వరకు గడువు విధించింది. ఈ నెల 25న ఓటరు తుది జాబితా విడుదల కానుంది.

**ఫారం-6 ద్వారా దరఖాస్తు..**

ఇది వరకే ఓటరుగా నమోదైన వాళ్ళు ప్రస్తుత జాబితాలో తమ పేరు ఉందో..? లేదో..? చూసుకోవాలి. పేరు లేకపోతే మిగతా 11లో..

# భక్తిశ్రద్ధలతో రంజాన్



- ఈద్గా, మజీద్ ల వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్ధనలు
- అలాయ్.. బలాయ్‌లతో ముస్లిం సోదరుల ఆత్మీయత
- వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు



వేములవాడ, ఏప్రిల్11, (ప్రజాజ్యోతి)

ముస్లింలు పవిత్రంగా భావించే ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక అయిన రంజాన్ పండుగ వేడుకలు పట్టణంలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ఉదయాన్నే పవిత్ర స్థ్నానాలు ఆచరించి, కొట్టబట్టలు ధరించి, ఈద్గా, మజీదులు వద్దకు చేరుకున్నారు. అనంతరం జిల్లాకు ముస్లింలు ప్రత్యేక సమాజ్ ప్రార్ధనలు చేశారు. సమాజ్ చేసిన అనంతరం ఒకరికి ఒకరు ఈద్ ముబారక్ తెలుపుకొని అలయ్ బలయ్ లతో ఆత్మీయత కనబరచుకున్నారు. కాగా ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, మత సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మిగతా 2లో..







# మోదీతోనే దేశానికి రక్ష

- ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ క్యాడర్ కూడా 'మోదీ'వైపే..
- అభివృద్ధి పనులకు నిధులన్నీ నేనే తెచ్చిన..
- లేఖలు రాసుడు తప్ప వినోద్ కుమార్ చేసిందేమిటి?
- సేతు బంధన్ స్కీం వచ్చిందే ఏడాది క్రితం..
- ఆ రోడ్ల విస్తరణ పనులు ప్రారంభమైందే నా హయాంలో.
- మరి బీఆర్ఎస్ అభ్యర్థి ఎట్లా నిధులు తీసుకొచ్చిండో సమాధానం చెప్పాలే..
- మంత్రి పదవి రాగానే పొన్నం ఎగిసిపడుతున్నడు.
- కరీంనగర్ అసెంబ్లీ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్ల సమావేశంలో బండి సంజయ్ వ్యాఖ్యలు



ప్రజా జ్యోతి కరీంనగర్ బ్యూరో : కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల క్యాడర్ లోనూ అత్యధిక శాతం మంది కార్యకర్తలు ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకే ఓటేసేందుకు సిద్ధమయ్యారని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ అన్నారు. ఈ దేశానికి నరేంద్ర మోదీ నాయకత్వమే శ్రీరామ రక్ష అని వారు భావిస్తున్నారని చెప్పారు. తాను ఎంపీగా ఉన్నప్పుడే వేల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన కరీంనగర్ నుండి వరంగల్, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట జాతీయ రహదారి పనులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారని, అట్లాగే ఏడాది క్రితమే ప్రవేశపెట్టిన సేత బంధన్ స్కీం పరిధిలోకి కరీంనగర్ ఆర్వోబీ నిర్మాణ పనులను తీసుకొచ్చి పూర్తి నిధులను కేంద్రం ద్వారానే తాను మంజూరు మిగతా 11లో..





# భక్తిశ్రద్ధలతో రంజాన్





మొదటిపేజీ తరువాయి...
మాట్లాడుతూ ఎంతో పవిత్ర మాసంగా పిలుచుకునే రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఆ అల్లా దయవల్ల ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను కోరుకున్నటు తెలిపారు.

**ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక రంజాన్ –ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

రంజాన్ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకొని, ఈద్ ముబారక్ తెలిపారు. ప్రేమ, మానవత్వం, త్యాగానికి ప్రతీక రంజాన్ అని, అల్లా దీవెనలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. పాడి పంటలు సంవృద్ధిగా పండి, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, వైస్ చైర్మన్ బింగి మహేష్,కౌన్సిలర్లు గోలి మహేష్, , మాజీమార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్, సయ్యద్ బాషా, అబ్దుల్ రజాక్, మహమ్మద్ అన్వర్, సయ్యద్ రసూల్, మహ్మద్ రఫీ, సయ్యద్ అలీలు పాల్గొన్నారు.













## వాకర్స్ ఆధ్వర్యంలో రంజాన్ వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) ప్రభుత్వ కళాశాల మైదానంలో ఘనంగా రంజాన్ వేడుకలు వాకర్స్ ఆధ్వర్యంలో ఉదయం కేక్ కట్ చేసి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ తి,సోదరభవానికి నిదర్శనంగా భావించే పవిత్ర రమజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షల తో ప్రపంచ మానవాళి, శాంతి,కోసం, ఆయురారోగ్యాల కోసం ప్రార్ధనలు చేస్తారని, ఆ అల్లాహ్ వారి ప్రార్ధనలను మన్నించి మానవాళిసుఖ సంతోషాల తో జీవితం గడపాలని, దేశంలో సోదరభావం పెంపొంది గంగా జమున సంస్కృతి కొనసాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్ ఎనగంధుల ఎల్లా రెడ్డి,విజయ కుమార్, స్వామీ,రషీద్ ,రాహీల్, మహఫూజ్ ఆలం, కొమురవెల్లి భాస్కర్, రాంమూర్తి, అమీరిశెట్టి తిరుపతి, బైరాగోని రవీందర్, వెంకన్న, శ్రీనివాస్, మంతెన రమేష్, తదితరుల పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకంక్షలు తెలిపారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్11:కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మాల మహానాడు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. దేశ ప్రజలకు పులే చేసిన సేవలను కొనియాడారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి తిరుపతి రెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ దుర్గం మల్లేష్మాల మహానాడు మండల కన్వీనర్ కాసర్ల సాంబారావు ఎంపీటీసీ మాదాసి సువర్ణ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ తాండ్ర గోవర్ధన్ మాదాసి చందర్చెవుల రాజమల్లు మాదాసు నారాయణ దాసరి రామచంద్రం గీత రాజయ్య బందెల ఎల్లయ్య దాసరి రాజయ్య మహంకాళి దాసరి రాజేశ్వరి భారతిలత లక్ష్మి సరోజన రమ కీర్తన రజిత మన్విత సుమారు 60 మంది పాల్గొన్నారు

### ఆనందోత్సవాల నడుమ ఘనంగా

## రంజాన్ పండుగ సంబరాలు

**ఆనందోత్సవాల నడుమ ఘనంగా రంజాన్ సంబరాలు**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా గురువారం పట్టణంలోని వెంకట్రావు పేట దర్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసి అనంతరం ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఇందులో భాగంగా పట్టణానికి చెందిన పలు పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి తేనేటి విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇతర పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కేశవపట్నంలో మహా మంత్ర జప కోటి యజ్ఞం ప్రారంభం





శంకరపట్నం, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి)కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం లోని బ్రహ్మ విద్యాశ్రమంలో లోక కళ్యాణార్ధం గురు, శుక్రవారాలు రెండు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన శ్రీరామ తారక నామ మహామంత్ర జపకోటి యజ్ఞం పారిశ్రామికవేత్త, గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు తణుకు ఓంకారం, భవాని శంకర ఆలయం వ్యవస్థాపక అధ్యక్షులు పాలడుగుల బాబన్నల ఆధ్వర్యంలో గురువారం శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానందగిరి స్వాముల వారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మహాత్ములు, పూజ్య పాదులు శ్రీ శ్రీ శ్రీ అపంగానందగిరి స్వామి, జగదీశ్వర నందగిరి స్వామి, చిదానంద గిరి స్వామి వార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో మొదటగా గణపతి పూజ, నవగ్రహ, శ్రీరామ చంద్ర ఆవాహన స్థాపిత దేవతా పూజలు, శ్రీ మద్భగవద్గీత పారాయణం,జప మంత్రం పఠించే వారి గోత్ర నామాలతో జప పత్రాల పూజలు జరిగాయి. అనంతరం శ్రీరామ తారక నామ మహామంత్ర యజ్ఞము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా మహా మంత్రాన్ని జపించిన ఐదుగురిని శ్రీ శ్రీ పరిపూర్ణానంద గిరి స్వామి శాలువా కప్పి సన్మానించారు. నేడు శ్రీరామ తారక నామ మహామంత్ర జత యజ్ఞము, హోమము, శ్రీరామ సహస్రనామార్చన, పూర్ణాహుతి, మహాత్ముల ప్రవచనం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, మండలంలోని ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల వారు ఈ కార్యక్రమంలో పాల్గొని సద్గురు పరమాత్మ కృపకు పాత్రుడు కావాలని నిర్వాహకులు తణుకు ఓంకారం, అడుగుల బాబన్నలు కోరారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొను భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవాపరులు పారిశ్రామికవేత్తలు తణుకు ప్రభాకర్, సత్యనారాయణ, కుమారస్వామిలు, మర్యాల మహేందర్ కర్మకొండ రాజయ్య, మండల ఉపాధ్యక్షుడు మోత్కూరి సమ్మయ్య, మాజీ ఎంపిటిసి గుర్రం రామస్వామి, తణుకు శ్రీనివాస్ , పుర ప్రముఖులు తదితరులతో పాటుగా గ్రామ ప్రజలు, ఇతర గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీ సీ విద్యుత్ ఉద్యోగుల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు



మంథని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) : విద్యుత్ బీసీ మిత్రులు, అధికారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. మంథని జ్యోతిరావు పూలే చౌకు వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. తర్వాత మంథని డివిజన్ ఆఫీస్ లో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంథని డివిజన్ ఉద్యోగ సంఘాల గౌరవ సలహాదారులు మంథని ఏ. ఈ, మల్లయ్య, సమల శ్రీనివాస్, లింగారెడ్డి, మల్లేశం, పల్లికొండ కుమారస్వామి, శివ సంతోష్ మాట్లాడుతూ దేశంలో గొప్ప సాంఘిక సంస్కర్త సామాజిక విప్లవకారుడు, కుల వివక్ష అంటరానితనంపై పోరాడిన పోరాట యోధుడు, మహిళలకు విద్య హక్కులకై ఉద్యమం చేసిన అట్టడుగు వర్గాల ఆశా జ్యోతి, పీడిత వర్గాల పితా మహుడు, బలహీన వర్గాల బాందవుడు, విద్యా వేత్త, సంఘ సంస్కర్త అయిన జ్యోతి రావు పూలే జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



### ఘనంగా జ్యోతిరావు పూలే

## 197వ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మేధావి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ టీ.కే. శ్రీనివాస్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను మున్సిపల్ ముందుగల డివైడర్ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన స్థలం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ టి.కే. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య లేనిదే ఏమి సాధించలేమని నిరక్షరాస్యత మూలంగా అన్ని అనర్థాలు ఏర్పడతాయి అన్న ఏకైక లక్ష్యంతో జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే విద్యకు పునాదులు వేశారని సమాజంలో అట్టడుగు వర్గాలు చైతన్యం కావాలంటే అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాంది పలికారన్నారు. అలాంటి మహానుభావుడు జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సంకెనపల్లి లక్ష్మణ్, మంద శ్రీనివాస్ గౌడ్, చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్, కార్యదర్శి మంతని రమేష్, సహాయ కార్యదర్శులు కన్నూరి ప్రభాకర్, హకిం, మేకల శ్రీకాంత్, కల్లేపల్లి దేవేందర్, మెరుగు యాదగిరి, కోశాధికారి బోయిన వినోద్, దాసోహం గోపికృష్ణ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో జరుపుకునే పండుగ రంజాన్

- **కఠిన ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులతోనే సాధ్యం**
- **ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసిన వోడితల ప్రణవ్**



హుజూరాబాద్ / ప్రజాజ్యోతి :ప్రపంచ దేశాలలో రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్ధనలు చేయడం జరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వోడితల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్,జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ...నా చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు చేయడం శుభదాయకమన్నారు.హుజురాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుక



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) : సంఘ సంస్కర్త శ్రీ జ్యోతిరావు పూలే 198 వ జయంతి వేడుకను పురస్కరించుకొని మెట్ పల్లి పట్టణము లో గల ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజత పూలమాలలు వేసి జయంతి వేడుకను ఘనంగా జరిపారు. అనంతరం జ్యోతిరావు పూలే చేసిన త్యాగాలు పోరాటాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానా వేణి సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్ వజ్జల బుచ్చిరెడ్డి, జక్కం బాబు ,గాజా రాజారెడ్డి, తోకలరాజేశ్వర్ ,రాంబాబుఅంజయ్య ,చిన్నయ్య ,నరసయ్య,శేఖరు ,నేమురి లక్ష్మణ్ ,జక్కం రమేష్, పెద్ద భూమయ్య , శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే 198వ జయంతి



మంథని,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): మహాత్మా జ్యోతరావు పూలే జయంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బెజ్జంకి డి గంబర్, సిపిఎం నాయకులు బూడిద గణేష్, పార్లమెంటు అభ్యర్థి బూడిద తిరుపతి ,బి ఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ బత్తుల సత్యనారాయణ,మనోహర్, సురేందర్, బావు .రవి, బుర్ర మల్లికార్జున గౌడ్ పాల్గొన్నారు.



## మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**రంజాన్ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే**

గోదావరిఖని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ ల సంక్షేమానికి కట్టుబడి ఉందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పునరుద్ఘాటించారు. గురువారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రంజాన్ పవిత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక ఫైవ్ ఇంక్లైన్ లోని ఈద్గా లో జరిగిన రంజాన్ వేడుకలకు ఆయన హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు .అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయే విజయాన్ని అందించారని, జీవితంలో గుర్తుండి పోయేలా పనులు చేస్తానని హామీ ఇచ్చారు.ఈద్గా చుట్టు ప్రహారి గోడ నిర్మాణం చేపడతామని, మైనార్టీ సోదరులకు శుభకార్యాలు జరిపించుకునేందుకు వీలుగా షాది ఖానా నిర్మాణం చేపడతామన్నారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు ఫూలే

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేష్ గౌడ్**



కథలాపూర్ ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాగాండ్ల రమేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మహత జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ధీన జన బాంధవుడని కొనియాడారు. మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, సమసమాజ స్థాపణలో భావి తరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా నిలిచాడన్నారు. సమాజంలో కులపరమైన వివక్షను, అన్యాయాలను రూపుమాపడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడన్నారు. ఆయన ఆలోచనలు లక్షలాదిమందికి శక్తినిస్తాయన్నారు. వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో దొప్పల జలంధర్, కాశీవత్తుల లక్ష్మీరాజం, లింగారావు,గాంధారి శ్రీనివాస్,బొంగు సత్యనారాయణ గౌడ్, అనంతరెడ్డి,నారాయణ గౌడ్,నర్సయ్య,నవీన్,వెలిచాల మధు,తెడ్డు శేఖర్, దివ్వి రాజు, న్యావనంది శ్రీనివాస్,తిరుపతి గౌడ్,ప్రేమ్ పాల్గొన్నారు.

## అజీమ్,ఖుతుబ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) :రంజాన్ పండుగ సందర్భంగా టీపీసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల సుజిత్ రావు గురువారం మర్కజి ఇంతజామీ కమిటీ మిల్లత్ -ఏ- ఇస్లామియా అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాష, పాత్రికేయుడు మహ్మద్ అజీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. ఖుతుబోద్దీన్ నివాసానికి వెళ్లి రంజాన్ పండగ లో భాగంగా కాంగ్రెస్ నాయకులు తేనేటి విందులో పాల్గొన్నారు.

# బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే పూలే ఆశయం

**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) మహాత్మా పూలే తన తుది శ్వాస వరకు దళితబడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే తపించారని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. గురువారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మహాత్మ పూలే 197వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజేష్ థియేటర్ వద్ద రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.పూలే,ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించారని ,వారి త్యాగం మహోన్నతమైనదన్నారు.అనేక అవమానాలకు ఓర్చి దళిత బడుగు బలహీన వర్గాల ఉద్ధరణనే తమ ఆశయంగా కొనసాగారని గుర్తు చేశారు.త్యాగపూరితమైన వారి జీవితాలు ప్రజలకు ఆదర్శం అన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాల్వ లింగస్వామి, పాతిపల్లి ఎల్లయ్య,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి, కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, రాష్ట్ర కార్యదర్శి మంతెన లింగయ్య,కార్పొరేటర్లు, మహంకాళి స్వామి బొంతల రాజేష్, ముస్తఫా, కొలిపాక సుజాత, కల్వల శిరీష సంజీవ్, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్,మాలెం మధు, బొమ్మక రాజేష్,టిడిపి నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు కంది చంద్రయ్య, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కో కన్వీనర్లు, ఇరుగురాల కిష్టయ్య, గద్దల శశిభూషణ్, దుబాసి బొందయ్య పెగడపల్లి నారాయణ,ఇండిబిల్లి రవీందర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్,కో కన్వీనర్లు, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల సమ్మయ్య సింగరేణి ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఈశ్వర్ సింగ్ నాయక్,రామగుండం రైల్వే ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి సదయ్య, ఎస్సీ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుష్పాక సంతోష్, వడ్డేపల్లి, క్రాంతి కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నాయకులు, శనిగారపు హరీష్, పుల్లూరి మహేందర్ కొంకటి సిద్ధార్థ,దొమ్మటి శేఖర్, మిడిదొడ్డి దేవి ప్రసాద్, పెద్దల్లి రామస్వామి ఉప్పులేటి పవన్ కుమార్, లింగస్వామి, నర్సయ్య పాల్గొన్నారు.

## ఎంపీ గా ఉన్న ఐదేండ్లలో మండల అభివృద్ధికి ఎంచేసావ్ బండి సంజయ్



కొడిమ్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):ఎంపీ గా గెలిచిన ఐదేండ్లలో మా కొడిమ్యాల మండలానికి బండి సంజయ్ ఎం చేసాడో శ్వేతపత్రం విడుదల చేయాలని పీసీసీ సభ్యుడు గోగూరి మహిపాల్ రెడ్డి డిమాండ్ చేసాడు.కొడిమ్యాల మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి హోదాలో కొండగట్టు అంజన్నను దర్శనం చేసుకొని ప్రచారం ప్రారంభించిన నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పై బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.అభివృద్ధి పైన చర్చకు రమ్మంటే రాని భాజపా,భారాస నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ పై అవాకులు చేవాకులు పేల్చడం విడ్డూరమని అన్నారు.గత 5 సంవత్సరాలనుండి ఎంపీ గా ఉన్న బండి సంజయ్ మండలానికి చేసిన అభివృద్ధి పైనా,తెచ్చిన నిధుల పైన శ్వేతపత్రం విడుదల చెయ్యాలని డిమాండ్ చేశారు.పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న కాలంలో కొడిమ్యాల మండల కేంద్రంలో మోడల్ స్కూల్,కస్తూర్బా స్కూల్,జూనియర్ కళాశాల,సబ్ స్టేషన్,జిల్లా స్థాయిలో జేఎన్టీయూ కళాశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఇంకోసారి పొన్నంపై,కాంగ్రెస్ నాయకులపై పిచ్చి పిచ్చి వాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి,కదారి మల్లేశం,చంద్రమోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు



జగిత్యాల, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించరన్నారు. అంటరానితనం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, అధ్యక్షులు కొక్కు గంగాధర్, తిరుపురం రాంచందర్, జాజాల రమేష్, ధూమాల గంగారం, భోనగిరి కిషన్, ఎనగందుల మోహన్, దయ్యాల హన్మంతు, గాలిపెల్లి గంగాప్రసాద్, సురుగు శ్రీనివాస్, బెజ్జంకి సతీష్, భోనగిరి లక్ష్మణ్ తదితర నాయకులు, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలు



కొడిమ్యాల,ఏప్రిల్11,(ప్రజాజ్యోతి): మహాత్మ జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ సంఘ రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం ఎనలేని కృషిని అందించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.వైస్ ఎంపీపీ ప్రసాద్, నెరెళ్ల మహేష్,పర్లపల్లి ప్రభుదాస్, ఆనందం,మాంకాలి గంగయ్య,కోలాపురం రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ లో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుక

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) : మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకనును పురస్కరించుకుని గురువారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ లో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ మహాత్మ జ్యోతి బాపూలే బడుగు బలహీన వర్గాలకు, అగ్రవర్ణ, పేద ప్రజలకు దేశంలోనే చదువు నేర్పించిన మొట్టమొదటి గురువు అని పేర్కొన్నారు. బాల బాలికలకు పాఠశాలలను ప్రారంభించిన మొదటి వ్యక్తి అని కొనియాడారు. అణగారిన వర్గాల కోసం సమానత్వం కోసం అలాగే రైతుల సమస్యల కోసం ప్రభుత్వ పెద్దలతో రాజీ లేని పోరాటం జరిపి రాజకీయ పాలన సమావేశంలో ప్రజా సమస్యలపై పోరాడిన మహా వ్యక్తిఅనికొనియాడారు.ఈకార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు అల్మాల రాంబాబు, ప్రధాన కార్యదర్శితునికివేణు గోపాల్, న్యాయవాదులు వెంకట నరసయ్య, వడ్డేపల్లి శ్రీనివాస్, ఒజ్జెల శ్రీనివాస్, రాజారాం, సుధాకర్, నరేందర్ రెడ్డి, జగన్, అశోక్, రాజా రెడ్డి, లక్ష్మారెడ్డి, వెంకటేశ్వర్లు, శశి, రమేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విక్రయదారులకు సర్టిఫికెట్ ల ప్రదానం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో భవానీ కిరాణం లో ప్రజలకు నాణ్యమైన సరుకులను విక్రయాలు చేస్తున్న కిరణ నిర్వహకుడు ద్యావరశెట్టి శివనాదంకు (ఎన్ ఎస్ ఎస్ ఓ ) నేషనల్ శాంపుల్ సర్వే అధికారులు సర్టిఫికెట్ ను గురువారం ప్రదానం చేశారు. ఈసందర్భంగా సంబదిత శాఖ అదికారులు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కిరాణా షాపులు నిర్వహిస్తున్న వాటిని గత కొంతకాలంగా గమనిస్తూ నాణ్యమైన సరుకులు ప్రజలకు అందజేస్తున్న వారిని గుర్తించి సర్టిఫికెట్ల ప్రధానం చేసి వారికీ మరింత సహకరాన్ని అందించేందుకు సర్టిఫికెట్ల ప్రధానం చేసినట్లు అధికారులు తెలిపారు. సర్టిఫికెట్లు పొందిన వారిని పలువురు అభినందించారు.




## పరమత సహనాన్ని పాటించే గొప్ప పండుగ రంజాన్

**మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి**

మంథని,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రి రమా సురేష్ రెడ్డి రంజాన్ పండుగను పురస్కరించుకొని గురువారం ఉదయం ఈద్గా వద్ద ప్రార్థనలను చేసే ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం నుంచి నెల రోజులు ఉపవాసం దీక్షలతో పాటు, దైవ ప్రార్థనలు చేయడం వల్ల గొప్ప ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. కులమతాలకు అతీతంగా అన్ని మతాలను గౌరవించే సాంప్రదాయం కేవలం ఒక భారతదేశంలో మాత్రమే ఉందని అలాంటి దేశంలో మనమందరం అన్నదమ్ముల్లగా కలిసి ఒకరికనొకరు గౌరవించుకుంటూ, పరమత సహనాన్ని పాటిస్తూ, రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకొని ఆ అల్లా దీవెనలను పొందాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో కొత్తగా ఏర్పడిన తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముస్లిం సోదరులకు అన్ని రకాల సౌకర్యాలతో పాటు వారి అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దల తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాలువలో చెత్త వేస్తే జరిమానా విధింస్తాం

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ శ్రీకాంత్**



గోదావరిఖని, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) : రామగుండం కార్పొరేషన్ లోని ప్రజలు ఎవరైనా కాలువలలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ హెచ్చరించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని కార్పొరేషన్ లో పూడికతీత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.కమీషనర్ సి హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం మల్లికార్జున్ నగర్ లో పెద్ద మురుగు నీటి కాలువలో నగర పాలక సంస్థ మినీ బ్యాక్ హో లోడర్ యంత్రం తో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. తొలగించిన పూడికను ట్రాక్టర్ లతో తరలించారు.రానున్న వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోకుండా సాఫీగా ప్రవహించడానికి వీలుగా పెద్ద కాలువల్లో పూడిక తీత వర్షాలు ప్రారంభమయ్యే లోపు నగరంలోని పెద్ద కాలువన్నిటిలో పూడిక తొలగింపు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు కమీషనర్ తెలిపారు. కాలువల్లో చెత్త వేయడం వలన నీరు నిలిచి వర్షా కాలంలో పరిసర ప్రాంతాలు ముంపుకు గురయ్యే ప్రమాదం ఉందని అన్నారు. కాలువలో చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఘనంగా రంజాన్ పర్వదిన వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంతో పాటు సిరికొండ, తాండ్రియాల, తకల్లపెల్లి ఇతర చుట్టూ ప్రక్కల గ్రామాల్లో ఈద్-ఉల్-ఫితర్‌ను మతపరమైన ఉత్సాహంతో వైభవంగా జరుపుకున్నారు. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లవిరుస్తోంది. ముస్లింలు ఈద్గాలు, మసీదుల వద్ద ఈద్ ప్రార్థనలు నిర్వహించి ఆలింగనం చేసుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు పై చేసిన దోపిడి బయటికి వస్తుంది

**కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శశిభూషన్‌కాచే**



మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేసిన దోపిడి అంతా త్వరలోనే బయటికి వస్తుందని, ఇందులో అక్రమాలకు పాల్పడిన వారందరికీ తగిన శిక్ష పడుతుందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శశిభూషన్ కాచే, ఎంపీపీ కొండ శంకర్, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఐయిలి ప్రసాద్‌లు అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తనపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశారని తాను అక్రమాలు చేస్తే ఎందుకు రుజువు చేయడం లేదని మాట్లాడరన్నారు. త్వరలో ఆయన చేసిన అవినీతి, అక్రమాలు బయటికి వస్తాయన్నారు. పుట్ట మధూకర్ నన్ను ఎప్పుడు జైలు పంపుతారా అని వేచి చూస్తున్నట్లుగా ఉందనడం గుమ్మడి కాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, అక్రమాలన్నింటిని బయటికి తీసుకు వచ్చే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలు లాంటి మేడిగడ్డ, అన్నారం, సిరిపురం బ్యారేజీల నిర్మాణాల లోపాలపై, భూసేకరణ సక్రమంగా జరిగిందా, ప్రాజెక్టు కట్టింది నీళ్ల కోసమా లేక ఇసుక కోసమా అనే విషయాలపై త్వరలోనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరుగుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డు పెట్టుకొని అవినీతికి పాల్పడిన కేసీఆర్ నుంచి పుట్ట మధూకర్ వరకు అందరికీ శిక్ష పడుతుందన్నారు. పుట్ట మధూకర్ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, దాడులు చేశారన్నారు. వీటన్నింటికి తప్పకుండా శిక్ష అనుభవిస్తారని వారు ఆరోపించారు. పుట్ట మధూకర్‌ను ప్రజలు గమనించారు కాబట్టే గత ఎన్నికల్లో 18 వేల ఓట్లు, తాజాగా జరిగిన ఎన్నికల్లో 32వేల ఓట్ల మెజార్టీని కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ అమలు చేశామన్నారు. మా నాయకుడు అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాన రహదారులు అద్దంలా మెరుస్తున్నాయని, భవిష్యత్తులో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బహుజన సేన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



వేములవాడ, ఎప్రిల్ 11, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలో బుధవారం మహాత్మా జ్యోతిరావు పూలే 197 జయంతి వేడుకలను బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘన నివాళులర్పించారు. వారి సామాజిక ఉద్యమాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ అనాదిగా ఆధిపత్య వర్గాలు బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించకుండా బానిసలుగా చేసుకుంటున్నారు అనే విషయాన్ని గ్రహించిన పూలే బడుగు బలహీన వర్గాలకు విద్య అనే ఆయుధాన్ని అందించడం కోసం అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. నేటికీ సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి నేటితరం యువత పూలేని ఆదర్శంగా తీసుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జింక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడు కుమారి అనిల్, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు నేదురి రాజకుమార్, సందెల నరేష్, సింగారపు ప్రశాంత్, మహంకాళి బాబు, సిర్రం వేణు, నేదురి శ్రీకాంత్, కుమ్మరి దీపక్, నేదురి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి రావు పూలె జయంతి వేడుకలు

**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళి**



వేములవాడ, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మ జ్యోతి రావు పూలె 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి రావు పూలె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళలకు, బడుగు బలహీనర్గాలకు,అగ్ర వర్ణ పేదలకు చదువును అందించిన గొప్ప మహనీయుడని, విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుందని, జ్ఞానం లేకపోతే అభివృద్ధి లోపిస్తుందని, అభివృద్ధి లేకపోతే సంపాదన నశిస్తుందని గాఢంగా విశ్వసించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరు జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని, ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు ప్రతాప సంతోష్, మాజీ అధ్యక్షులు పోత్తూరు అనిల్ కుమార్, పెంట రాజు, కే. విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గుజ్జె మనోహర్, పంపరి శంకరయ్య ,మహిళ న్యాయవాది అన్నపూర్ణ ఉన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



మల్లాపూర్ ఏప్రిల్11,ప్రజాజ్యోతి: భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని బీసీ సంఘాల మండల అధ్యక్షుడు సిరిపురం రాజేష్ కుమార్ పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను బీసీ సంఘాల మండల అధ్యక్షుడు సిరిపురం రాజేష్ కుమార్ గురువారం ఘనంగా నిర్వహించారు.అనంతరం మల్లాపూర్ మండల కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో బీసీలకు పెద్ద ఎత్తున అన్ని పార్టీల సీట్లు కేటాయించి బీసీల నినాదంతో ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.భారతదేశంలో అక్షర జ్ఞానం అందరికీ కావాలని ఆకాంక్షించిన తొలి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని వారి ఘనతని కొనియాడారు. భార్య సావిత్రిబాయ్ కి చదువు చెప్పించి, ఆమెను తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేసిన ఘనత జ్యోతిరావు దక్కింది అన్నారు.వారి వెంట నాయకులు ప్రధాన కార్యదర్శి ముష్కరి సురేందర్, పుప్పాల మహేష్,పట్టణ అధ్యక్షుడు వంగ శివ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అంబెడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



మల్లాపూర్, ఏప్రిల్11,ప్రజాజ్యోతి: భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్నీ జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని,అదే విధంగా ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులతో అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేయించి జయంతి కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర నాయకులు, అద్వకేట్ ఎర్ర రమేష్ డిమాండ్ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

## ఆపదలో ఉన్న ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు**



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి) : ఆపదలోఉన్నఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు అన్నారు.గురువారం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కోరుట్ల మండలం నాగులపేట వాస్తవ్యురాలు సంగం అరుణ అనే పేద ఆర్యవైశ్య మహిళకు 20000 రూపాయలు ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుల సహకారంతో అందించడం జరిగింది. మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకొనడమే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్మీ రవి కుమార్, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, వాసవి సేవాదళ్ అధ్యక్షులు దొంతుల సంతోష్, యువజన సంఘం అధ్యక్షులు చకినం కేదార్ నాథ్, చిటిమెల్లి శ్రీనివాస్, రాగెళ్ళ సాయిరాం, ఎలగందుల సంతోష్, భూసం సతీష్, గోలి ప్రవీణ్, రాజేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



కమనీయం కడు రమనీయం

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం

మల్లాపూర్ ఏప్రిల్ 11,ప్రజాజ్యోతి: మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు ప్రవీణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్వామి వారికి ఉదయాన్నే ప్రధాన అర్చకులు అభిషేకం,అలంకరణ చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో హోమోస్తవ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం స్వామివారి కళ్యాణం మహోత్సవం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి కల్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి తీర్థప్రసాదాలని వితరణ చేశారు.అదే విధంగా ఉత్సవమూర్తుల ఊరేగింపు ఘనంగా జరిగింది. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ధన రేకుల మల్లు -సంతోష్,ఎంపీటీసీ మామిడి మంజుల-లక్ష్మారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు,అన్ని కుల సంఘాల పెద్దమనుషులు, గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కథలాపూర్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. కథలాపూర్ మండల జెడ్పీహెచ్ఎస్ పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-01 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు గురువారం మండల కేంద్రంలోని ఎస్సార్ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు భూమాచారీ, శశిధర్, శ్రీనివాస్, గంగాధర్, రాజయ్య, అంజయ్య, అఖీల్ అహ్మద్, అహ్మద్ పాషా, గోపాల్ రెడ్డిలను శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఈ మధుర జ్ఞాపకాలను గుర్తుగా ఫొటోలను తీసి తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. సాయిరెడ్డి, జీవన్ రెడ్డి, రవి, గంగా మహేష్, స్వప్న, మహేష్, త్రివేణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ వాణిజ సెల్ మండల అధ్యక్షుడిగా నార్ల లక్ష్మణ్



ఇల్లంతకుంట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి) బిజెపి పార్టీ వాణిజ సెల్ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన నార్ల లక్ష్మన్ ను నియమించినట్లు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేక మల్లేశం మండల ప్రధాన కార్యదర్శి శ్రావణ్ ,బత్తిని స్వామి ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగుతా

- మహనీయులను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ది
- తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ భయబ్రాంతులుకు గురి చేస్తోంది..
- రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నరు
- పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



మంథని,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతిబా పూలేను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంఛార్జి పుట్ట మధూకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబాపూలే 197 వ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏప్రిల్ మాసం అంటేనే మహానీయుల మాసంగా పిలుస్తున్నారన్నారు. ఈ మాసంలోనే దొడ్డి కొమురయ్య, బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వంటి మహానీయులు జన్మించారన్నారు. వీరంతా సమాజం కోసం వారి జీవితాలను త్యాగం చేశారని, అలాంటి మహానీయులను స్మరించుకోవడం మనందిరి బాధ్యత అన్నారు. మహానీయుల చరిత్రను ఇంకా తెలుసుకోవడంతో పాటు సమాజానికి కూడా తెలియజేసేలా మహానీయుల స్ఫూర్తి దీక్షను తీసుకున్నానన్నారు. మహానీయుల స్ఫూర్తి దీక్షను ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగిస్తామని, ఈ దీక్ష సందర్భంగా ప్రత్యేక డ్రెస్ కోడ్‌లోనే ఉంటూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. చదువు లేక పోవడం వల్లే అజ్ఞానంతో మనుషలం అనే విషయాన్ని మరిచి పోతున్నామని, చదువు వల్ల అవమానాలు అర్థమవుతాయని 1848వ సంవత్సరంలో మహాత్మాజ్యోతిబాపూలేకు ఎదురైన ఒక సంఘటన మన దేశ భవిష్యత్తును మార్చిందన్నారు. ఈ దేశంలో అక్షరాలకు దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా పూలే అని వివరించారు. డాక్టర్ బీఆర్. అంబేద్కర్ జ్యోతిబాపూలే చరిత్రన అద్యాయనం చేసి గురువుగా స్వీకరించారన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలతో రాజ్యాంగంలో విద్యను హక్కుగా చేశారన్నారు. మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇంకా బానిసలుగా ఉండటానికి కారణం పూలే, అంబేద్కర్ చరిత్రలు తెలియక పోవడమేనన్నారు. దీని వల్ల 3 ఓట్లు ఉన్న ఒకే కుటుంబం రాజ్యమేలుతుందన్నారు. నాకు కుర్చీలు, అధికారం ముఖ్యం కాదని, మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న జాతులకు రాజ్యాధికారం తీసుకు రావాలన్నదే నా లక్ష్యమన్నారు. మహాత్మాపూలేను అవమానించడంతో పాటు బాబా అంబేద్కర్, కొమురంభీం మహానీయుల విగ్రహాలను పెట్టకుండా పోలీస్స్టేషన్‌లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తరువాత భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్న రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నారన్నారు. అధికారులు శాశ్వతంగా ఒకే ఊరిలో ఉద్యోగం చేయరని.. ఉద్యోగం మాత్రమే శాశ్వతం అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిని పట్టించుకోకుండా ఇలా వ్యవహరించడం సరికాదని ఇది సమాజానికి గొడ్డలి పెట్టులాంటిందన్నారు. తమకు కూడా రాజ్యాంగంలో ఉన్న హక్కుల గురించి తెలుసు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ముంబైలో ఉన్న డాక్టర్ బీఆర్. అంబేద్కర్ స్వగృహమైన రాజగృహాన్ని సందర్శించేందుకు వెళ్తున్నట్లు తెలిపారు.

# బండి సంజయ్ కి ఓట్లు అడిగే అర్హత లేదు

**బిఆర్ఎస్ అధికార ప్రతినిధి శాతరాజు యాదగిరి**



మానకొండూరు, ఏప్రిల్11(ప్రజాజ్యోతి) గుడి,బడి కానీ, కనీసం ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. మండల కేంద్రంలో మీడియా ప్రతినిధుల సమావేశంలో బిఆర్ఎస్ అధికార ప్రతినిధి,,శాతరాజు యాదగిరి, మాట్లాడుతూ... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి ఎంపీగా బండి సంజయ్ కుమార్ ఐదేళ్లలో ఓ గుడి,బడి కానీ, కనీసం ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో బిజెపికి 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు కదా, అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేది ఏం లేదు, గడిచిన ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆరు గ్యారెం టీలతో పేరుతో అబద్ధాల పునాదులపై ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలుపై,సాగునీటి సమస్య రైతుల సమస్యలు, వ్యవసాయ రైతులకు రెండు లక్షల రుణమాఫీ వంటి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుపై రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిని బండి సంజయ్ ఎందుకు ప్రశ్నించడం లేదు. అన్నారు,బండి సంజయ్ నోరు తెరిస్తే మతాల మధ్య సిచ్చులు పెట్టి, శ్రీ రాముడి పేరును రాజకీయం చేస్తూఓట్లు అడగడం, మాట్లాడితే బిఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ను విమర్శించడం,ఎన్నికలు వచ్చేముందు పాదయాత్రలు, జైత్రయాత్ర లు మొదలుపెట్టడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఎద్దేవ చేశారు. సమైక్యాంధ్ర పాలనలో వివక్షకు గురైనీళ్లు,నిధులు,నియామకాల కోసమే తెలంగాణ ఉద్యమం పుట్టింది,ఉద్యమానికి ఊపిరి, కొట్లాడి సాధించిన తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ పదేళ్లులో ఎంతో అభివృద్ధి చేసింది. తెలంగాణ ద్యమంలోకేసీఆర్ వెన్నంటే ఉండి క్రియాశీలక పాత్ర పోషించిన బోయినపల్లి వినోద్ కుమార్ తను ఎంపీగా ఉన్న ఐదేళ్ల కాలంలో 2014నుంచి 2019 వరకు ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు స్మార్ట్ సిటీ, కొత్తపల్లి-మనోహరబాద్ రైల్వేలైన్, కరీంనగర్ చుట్టు పక్కల నాలుగు జాతీయ రహాదారుల నిర్మాణం ట్రిబుల్ ఐటీ, 50 కోట్ల వ్యయంతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం వంటి అభివృద్ధి పనులను చేపట్టి అన్ని రంగాలను అభివృద్ధి పరిచిన వ్యక్తి బోయిన్పల్లి వినోద్ కుమార్ అని,మళ్ళీ పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి బోయిన్పల్లి వినోద్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. శాతరాజు యాదగిరి అన్నారు.



## సామాజిక విప్లవకారుడు పూలే

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్.**

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): సిరిసిల్ల పట్టణంలో శివనగర్ కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల సంఘం జిల్లా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాకాల శంకర్ గౌడ్ మాట్లాడుతూ. స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మా అయితే స్వతంత్ర భారతానికి ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడు జన నిరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక పోరాటం చేసిన సామాజిక విప్లవ యోధుడు జ్యోతి బాపులే.విద్య లేనిది ఏం నమ్మి బడుగు బలహీన వర్గాలకు విద్య అందించడానికి పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతిరావు పూలే. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా జ్యోతి బాపూలే తన గురువు అని చెప్పడం వల్ల జ్యోతి బాపూలే భారతీయ సమాజాన్ని ఎంతగా ప్రభావితం చేశాడో మనం అర్థం చేసుకోవచ్చు. ఆయన ఆశయ సాధనకు నేటితరం కృషి చేయాల్సిన అవసరం ఎంతో గాను ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, ఉపాధ్యక్షులు అంబటి రమేష్, పరకాల రవీందర్, కార్యదర్శులు పాముల స్వామి గౌడ్, కొత్వాల్ ప్రవీణ్, కోలాటం మల్లేశం, శ్రీనివాస్, భూమేష్, ప్రతాప్, హరిప్రసాద్, శ్రీనివాస్, మహేష్, రవీందర్, శ్రీపతి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి



ఇల్లంతకుంట ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి )మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాతెలంగాణ అంబేద్కర్ యువజన సంఘంరాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సావనపెల్లి రాకేష్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహం ఏర్పాటు చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.అక్షరం కొందరికీ కాదు అక్షరజ్ఞానం అందరిదీ కావాలని అకాంక్షించిన ఆచరించిన భారతదేశ మొట్ట మొదటి సామాజిక విప్లవ కారుడు, కనీస మానవ హక్కులు లేకుండా జీవిస్తున్న శూద్రులకు అతి శూద్రులకు పాట శాలలు వసతి గృహాలు స్థాపించిన విద్య దాత, మహిళలు చదువుకుంటే దేశానికి వెలుగవుతారని భావించి భార్యనే మొట్ట మొదటి ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన గొప్ప సంఘ సంస్కర్త,ధర్మ శాస్త్రాలు వేదాలు పురాణాల వాస్తవిక తను ప్రశ్నించి బ్రాహ్మణిజానికి సవాలుగా మారిన గొప్ప హేతువాది, సత్యాన్ని సత్యంగాను అసత్యాన్ని అసత్యం గాను తెలుసుకోవడమే నిజమైన విద్య అని చెప్పి సత్య శోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసిన దార్శనికుడు, పూనా పట్టణంలో 11 లక్షల మంది సమక్షంలో మహాత్మా అని గౌరవించబడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకై నేటి యువత కృషి చేయాలనీ అన్నారు.

## నేడు మండలంలో బండి పర్యటన

కథలాపూర్, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలంలో బిజేపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ పర్యటించనున్నట్లు మండల బిజేపి నాయకులు తెలిపారు. శుక్రవారం మండలంలోని పోతారం, కథలాపూర్, తకల్లపెల్లి, సిరికొండ గ్రామాల్లో బిజేపి నాయకుల కుటుంబాలని పరామర్శిస్తారని అనంతరం పంట నష్ట రైతులను పరామర్శించి సమావేశంలో పాల్గొంటారని మండల బిజేపి నాయకులు వెల్లడించారు.

# జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్



## జ్యోతిరావ్ పూలే కు ఘన నివాళ్ళు

ప్రజా జ్యోతి కరీంనగర్: కులం పేరుతో తరతరాలుగా, అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మ స్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే అని అయన 198వ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పిస్తు ఆయన సేవలను తెలంగాణ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మీసాల మల్లిక్ కొనియాడారు. అట్టడుగు వర్గాలకు చదువు అందించడం ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆ దిశగా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు పూలె అని అన్నారు..1888 మే 11న వేలాది మంది ప్రజలచేత మహాత్మా బిరుదును పొందిన మహనీయుడు పూలె గారని అన్నారు.. ఈ కార్యక్రమంలో బహుజన వాదులు పొత్తూరి దేవదాస్, రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, సుదీర్, శివకుమార్, శంకర్, ప్రవీణ్, మల్లేష్, నర్సన్న తదితరులు పాల్గొన్నారు..

## జ్యోతిబా పూలే కు ఘనంగా నివాళులు అర్పించిన బీసీ అఖిలపక్ష నాయకులు



ప్రజా జ్యోతి కరీంనగర్ : మహాత్మా జ్యోతిబా పూలే జయంతి ని పురస్కరించుకొని బీసీ సంఘాల అఖిలపక్ష నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కరీంనగర్ లోని జ్యోతిబా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో పూలే 198 జయంతి కార్యక్రమానికి సీనియర్ బీసీ నాయకుడు కేశిపెద్ది శ్రీధర్ రాజ్,జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య లు ముఖ్య అతిధులుగా పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని తెలిపారు.సమాజంలోని కులపరమైన వివక్షను రూపు మపడానికి తన జీవితాన్నే ధారపోసిన మహాత్ముడని కొనియాడారు.చదువు ద్వారానే బీసీలు అభివృద్ధి చెందుతారని ముఖ్యంగా మహిళలు చదువుకోవాలని తన భార్య సావిత్రి బాయి పూలే చదువు నేర్పించి బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన గొప్ప ఆదర్శ మూర్తి అని అన్నారు.పూలే బ్రతికున్నంత కాలం బడుగుల అభ్యున్నతి కి కృషి చేసిన మహనీయులను నవ సమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. తన ఆశయాలను కొనసాగించడం కొరకు ప్రతి బీసీ బిడ్డ ముందుండాలని పిలుపునిచ్చారు. జ్యోతిబా పూలే మైదానంలో పూలే పుణ్య దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారిని గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరకొండ సంతోషిని, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు మంతెన కిరణ్ , దుప్పటపల్లి మురళి కార్యదర్శులు



పెంట శ్రీనివాస్ , కాయతోజి బ్రహ్మచారి,యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జి యస్ ఆనంద్, అధికార ప్రతినిధి పోశాల రవికుమార్ గౌడ్, రవీంద్ర చారి, బీసీ సీనియర్ నాయకులు వరాల నరేందర్, కుబుస ఆదర్శ్, పోకల విజయ్ , శ్రీనివాస్, ప్రసాద్,బీసీ అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

- **దేశాన్ని మతతత్వ శక్తులతో కాపాడుకోవాలి**
- **రాజ్యాంగ పరిరక్షణకై సెక్యులర్ వాదులకు ఓటెయ్యాలి**
- **ధర్మం.. రాజకీయం వేరు కాదు.. ఇస్లాం నాయకత్వ లక్షణాలను నేర్పింది**
- **సాలెహ్ నగర్ ఈద్గాలో పెద్ద ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఈదుల్ ఫితర్ సందేశం**
- **ఈద్-ఉల్-ఫితర్ పండుగ నమాజ్ కు వేలాదిగా హాజరైన ముస్లింలు**



కరీంనగర్, ఏప్రిల్ 11: జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్ మాసం అని, మానవీయ విలువలకు తిలోదాకాలిచ్చిన వారికి, రమజాన్ మాసంలో గడిపే జీవన విధానం చక్కటి ఉదాహరణ అని కరీంనగర్ ఈద్గా పెద్ద గురువు, ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం నగరం లోని రేకుర్తి సాలెహ్ నగర్ ఈద్గాలో ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి ముఫ్తి ఘియాస్ మొహియొద్దీన్ ఈద్–ఉల్–ఫితర్ సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని దేశాన్ని రక్షించుకునేందుకు సెక్యులర్ వాదులకు ఓటేయాలని మతతత్వ శక్తులతో దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు ధర్మం రాజకీయం వేరు కాదని ప్రతి ఒక్కటి ధర్మంతో ముడిపడి ఉందని గుర్తు చేశారు ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అని కానీ ఇక్కడ ఒక వర్గం వారికి పెద్దపీట వేస్తూ మైనారిటీలను అణగదొక్కే కుట్రలు చేస్తున్నారని న్యాయస్థానాలను సైతం లెక్కచేయకుండా పాలకుల వ్యవహార శైలి ఉందని, ఇది ప్రజాస్వామ్యం వ్యవస్థకు మాయని మచ్చగా మిగిలిపోతుందని అభివర్ణించారు. భారతదేశం సకల కులాల మతాల ఆచార వ్యవహార సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ప్రపంచంలో ఆదర్శవంతమైనటువంటి ఈ దేశాన్ని ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థను అనగదొక్కేందుకు కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు పొందడం కోసం కులాల వారిగా మతాలవారీగా ప్రాంతాలవారీగా విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు ఎటువంటి కుహానా వాదులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని సెక్యులర్ వాదులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లింలు జరుపుకునే ‘ఈద్’కి రంజాన్ మాసంతో సంబంధం ఉండటం వల్ల ఈ పండుగ అదే పేరుతో ప్రసిద్ధికెక్కింది. నిజానికి రమజాన్ అన్నది సంవత్సరంలోని పన్నెండు నెలల్లో తొమ్మిదవ నెల పేరు. దీనికింతటి ప్రత్యేకత రావడానికి కొన్ని కారణాలున్నాయి. సర్వ మానవాళికి మార్గదర్శక గ్రంథమైన పవిత్ర ఖురాన్ రమజాన్ మాసంలోనే అవతరించింది. మానవజాతికి జ్ఞాన కాంతిని ప్రసాదించే దివ్యజ్యోతి రమజాన్ మాసంలో అవతరించిన కారణంగానే ఈ మాసానికి ఇంతటి గౌరవం, ఘనత, పవిత్రత ప్రాప్తమయ్యాయి. మానవుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి అద్భుతంగా ఉపకరించే ‘రోజా’ అనే ఉపవాస వ్రతాన్ని కూడా దైవం ఈ నెలలోనే విధిగా చేశాడు.ఇది జనహృదయాల్లో భయభక్తులు జనింపజేసి, మానవీయ విలువలను, సుగుణాలను పెంపొందిస్తుంది. పాపకార్యాలు, దుర్మార్గాల వైపుకు మనసు పోకుండా కాపాడుతుంది. ఉపవాసం వల్ల సహనశక్తి పెరుగుతుంది. జాలి, దయ, కరుణ, త్యాగం, పరోపకారం లాంటి సద్గుణాలు అలవడతాయి. స్థితిపరులు ఉపవాసం పాటిస్తే, పేదసాదల ఆకలి బాధను వారు అనుభవపూర్వకంగా తెలుసుకోగలుగుతారు. ఇలా మరెన్నో మానవీయ, నైతిక సుగుణాలను మానవుల్లో పెంపొందింపజేసే ఏర్పాటును చేసిన విశ్వప్రభువుకు కృతజ్ఞతగా నెల రోజుల ఉపవాసాలను ముగించి షవ్వాల్ మొదటి తేదీన ఈద్ జరుపుకుంటారన్నారు.దేవుని మన్నింపు లభించే మహత్తర శుభదినం ఈద్. తప్పులు, పొరపాట్లకు క్షమాపణ కోరుకునే రోజు ఈద్. జరిగిన తప్పుల పట్ల సిగ్గుపడుతూ, ఇకముందు తప్పులు చేయం అని, దైవమార్గంపై స్థిరంగా ఉంటామని సంకల్పం చెప్పుకునే రోజు ఈద్. కనుక దేహంలో ప్రాణం ఉండగానే దైవం ఇచ్చిన సదవకాశాన్ని వినియోగించుకొని సన్మార్గం వైపు మరలాలి. ఒక విషయం సత్యమని తెలిసినా దానికనుగుణంగా తమ జీవితాలను మలచుకోడానికి చాలామంది ముందుకు రారన్నారు.ఇదే మానవుల బలహీనత. దీన్ని అధిగమించడంలోనే విజ్ఞత, వివేకం దాగి ఉన్నాయి. పుట్టిన ప్రతి మనిషీ గిట్టక తప్పదన్న విషయం ఎంత సత్యమో, ఈ అశాశ్విత దేహం నుండి ఆత్మ ఎప్పుడు వీడిపోతుందో ఎవరికీ తెలియదన్నదికూడా అంతే సత్యం. అందుకే ఈ ఆత్మజ్యోతి ఆరిపోకముందే జాగృతమై దైవం వైపు మరలాలి. జరిగిపోయిన తప్పుల్ని సవరించుకొని రుజుమార్గం పైకిరావాలి. మనం తెలిసీ తెలియక చేసిన పాపాలను క్షమించడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడన్నారు.పవిత్ర రమజాన్ దీనికి చక్కని అవకాశం కల్పించింది. ఈ నెల్లాళ్ళూ ఎంతటి నియమ నిష్ఠలతో గడిపారో ఇకముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తామని ప్రతిన బూనాలి. ఈద్ పర్వదినం సందర్భంగా ఇలాంటి దృఢ సంకల్పం చెప్పుకుంటే అది నిజమైన పండుగ రోజు అవుతుంది. జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసే శుభదినం అవుతుంది. ఒకవేళ ఈవిషయాలపట్ల శ్రద్ధ వహించక పోతే ఈద్ సౌభాగ్యానికి దూరమయ్యే ప్రమాదం కూడా ఉంది. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దైవానికి కృతజ్ఞతలు చెల్లిస్తూ పవిత్ర జీవితం గడిపే ప్రయత్నం చెయ్యాలని సూచించారు. వ్యాధుల బారినుండి, అప్పుల బారినుండి, శత్రువుల బారినుండి,కరువుకాటకాల నుండి, దారిద్ర్యం నుండి తమను, దేశాన్ని, యావత్ భూప్రపంచాన్ని రక్షించమని, ముఖ్యంగా కరోనా మహమ్మారి నుండి మానవాళినంతటినీ కాపాడమని విశ్వప్రభువును వేడుకోవాలి. స్నేహితులు, బంధువులు, ఇరుగు పొరుగు, పరిచితులు, అపరిచితులందరితో సంతోషాన్ని పంచుకోవాలి. ‘ఈద్ ముబారక్’ అంటూ శుభాకాంక్షలు తెలుపుకోవాలన్నారు. పండుగ పరమార్థాన్ని అవగాహన చేసుకుంటే రమజాన్ ఆరాధనల ఆశయం నెరవేరుతుంది. భావి జీవితాలు సుఖ సంతోషాలతో గడిచిపోతాయి. సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయి. ఒక చక్కని సుందర సమాజం ఆవిష్కృతమవుతుంది. పండుగ పంచిన మంచి మానవ జీవితాల్లో చివరి శ్వాస వరకూ గుబాళించాలని మనసారా కోరుకుందామని సందేశం ఇచ్చారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు ఈద్–ఉల్–ఫితర్ శుభాకాంక్షలు తెలిపి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.

## కరాటేతో ఆత్మ విశ్వాసం, ఆత్మస్థైర్యం పెంపొందుతాయి

**ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**



జగిత్యాల రూరల్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) : కరాటేతో ఆత్మ విశ్వాసం, ఆత్మస్థైర్యం మరింత పెంపొందుతాయని ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా మల్యాల క్రాస్ రోడ్ లోని ఆల్ఫోర్స్ (ఎన్ఎస్వీ) స్కూల్ లో ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గురువారం ఈ విద్యా సంవత్సరం కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థిని, విద్యార్థులకు కలర్ బెల్ట్ అప్ గ్రేడింగ్ టెస్ట్, సర్టిఫికెట్స్ ల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ విద్య అని, అన్ని యుద్ధ విద్యలకు కరాటే మాతృకళ అని అన్నారు. అలాగే కరాటే నేర్చుకొని అందులో సాధించే ఎస్జీఎఫ్ఐ సర్టిఫికెట్స్ ద్వారా భవిష్యత్తులో ఉన్నత విద్య, ఉన్నతమైన ఉద్యోగాలు స్పోర్ట్స్ రిజర్వేషన్ కోటాలో సాధించడానికి అవకాశం ఉంటుందని విద్యార్థులకు ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు కరాటేలోని మెలకువలు వాటిని సాధించే ప్రక్రియలలో క్రమశిక్షణ అలాగే సమాజంలో జరిగే విపత్కర పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. మల్యాల ఆల్ఫోర్స్ బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పాల్గొనటమే కాకుండా పథకాలు సాధించటం అభినందనీయం అని అన్నారు. అలాగే అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర కరాటే అసోసియేషన్ చైర్మన్ ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ హాజరై పిల్లల యొక్క శక్తి సామర్థ్యాలు ప్రతిభా పాటవాలను పరీక్షించి అందులో ఉత్తమ ప్రతిభాపాటవాలు అత్యంత నైపుణ్యం కనబర్చిన పిల్లలకి బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో రంజాన్ వేడుకలు జరుపుకున్న గులాం అహ్మద్

కరీంనగర్ ఏప్రిల్ 11 ప్రజా జ్యోతి : ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ పర్వదిన వేడుకలను అమెరికా లోని చికాగో నగరంలో తన కుటుంబ సభ్యులతో కలిసి జరపుకున్నారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ హిందూ ముస్లింల సోదర భావానికి ప్రేమ సహనం ఓపిక తదితర మానవి అంశాలన్నింటికీ అద్దం పట్టేదే ఈద్–ఉల్–ఫితర్ రంజాన్ అని ఈ పవిత్రమైన మాసంలో అలవర్చుకున్నటువంటి క్రమశిక్షణ దైవభీతి ఓర్పు మానవ జీవితంలో రాబోయే రోజుల్లోనూ ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఆకాంక్షించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కిషన్గంజ్ బీహార్ నుంచి అత్తరు ఇమాన్ మహారాష్ట్ర ఔరంగాబాద్ నుంచి ఎన్టీఆర్ జలీల్ లో అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని అల్లా తో ప్రార్థించినట్లు తెలిపారు. మతతత్వ శక్తులకు రాబోయే ఎన్నికల్లో చోటు లేకుండా సెక్యులర్ వాదులను ఓటు అనే ఆయుధం ద్వారా గెలిపించుకోవాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాతో పాటు పట్టణ ప్రజలకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్నటువంటి ముస్లిం సోదర, సోదరీమణులందరికీ ఈ శుభాకాంక్షలు తెలిపారు.





## రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

కొడిమ్యాల,ఏప్రిల్ 11,(ప్రజాజ్యోతి):వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు.గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలోని తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.తదనంతరం శాశ్వత వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు పంపుహౌస్ వద్ద భూమి చదును చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.మండల కాంగ్రెస్ అద్యక్షుడు చిలివేరి నారాయణ,వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, పీసీసీ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శి పూలే

**లోకిని శారద హెచ్ఎం జడ్పీహెచ్ఎస్ (గర్ల్స్ )**



సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): సిరిసిల్ల పట్టణంలో గీతా నగర్ ఉన్నత పాఠశాలలో మహాత్మ జ్యోతి రావు పూలే 198 వ జయంతి ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జడ్పీ హెచ్ఎస్ (గర్ల్స్) హెచ్ఎం లోకినీ శారద మాట్లాడుతూ. భారత దేశ ఆధునిక యుగ వైతాళికుడు జ్యోతి రావు పూలే అని ,దేశ ప్రప్రథమ సామాజిక తత్వవేత్త గాంధీ ముందే బడుగు బలహీనవర్గాల ప్రజల చే మహాత్మా అని పిలిచారు. అని కుల రహిత సమాజం కోసం కృషి చేసిన మహనీయులు మానవతా వాది జ్యోతి రావు పూలే అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు దోర్నాల భూపాల్ రెడ్డి,మైలరం తిరుపతి,ప్రకాష్ రావు,రాజలింగం,నరేందర్,శ్రీపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గుంజపడుగులో మహాత్మ జ్యోతి బా పూలే జయంతి వేడుకలు



మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక విప్లవకారుడు, దేశంలో అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు, మహిళోద్ధరణకు కృషిచేసిన మహనీయులు మహాత్మా జ్యోతి భా పూలే జయంతి వేడుకలను బిజెపి శ్రేణులు గుంజపడుగులో ఘనంగా నిర్వహించారు. బీజేపీ మంథని మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్, నాయకులు గుంజపడుగు గ్రామంలోని పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా జ్యోతి భా పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు చిదురాల మధుకర్ రెడ్డి , మండల కోశాధికారి ఎల్కా సదానందం, భూత్ అధ్యక్షుడు మణుగు కొమురయ్యా, బూడిద విష్ణు వర్ధన్, విరబోయిన తిరుపతి, కసిపేట అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు బాపులే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దాం

**--ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



వేములవాడ, ఏప్రిల్ 11, (ప్రజాజ్యోతి): జ్యోతిరావు బాపులే ఆలోచన విధానాన్ని కొనసాగిద్దామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతిరావు బాపులే జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి యువతరం ఆ మహనీయుని ఆలోచనలు, ఆశయాలు తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. జ్యోతిరావు బాపులే ఆనాటి కాలంలోనే అణచివేతకు గురవుతున్న వెనకబడిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు అని అన్నారు. ఆ కాలంలోనే మారుతున్న ప్రపంచానికి,దేశానికి అనుగుణంగా ఉండేందుకు, అణిచివేత నుండి బయటకు రావాలంటే చదువు ఒక్కటే తోడ్పాటు అందిస్తుందని చదువు యొక్క ప్రాముఖ్యతను అనేక మందికి తెలుపుతూ ఎంతోమందిని ఉన్నతమైన మార్గంలో వెళ్లేందుకు ఒక దారి చూపిన గొప్ప విద్యావేత్త అని అన్నారు. మహాత్మ జ్యోతిరావు బాపులే సతీమణి సావిత్రి బాయి పూలే మన దేశంలో మొట్టమొదటి భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి అని అన్నారు. వారు సమాజంలోని అట్టడుగు కులాల అభివృద్ధికి తోడ్పడు అందించారని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తూ వారు ఉన్నతమైన చదువులు చదివేందుకు వీలుగా ఫీజు రీయంబర్స్మెంట్ పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. వెనుకబడిన తరగతుల వారురాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ముందుకు పోవాలని,వారు ఉన్నత స్థాయిలో ఉండాలని ఆనాడు రాజీవ్ గాంధీ రాజ్యాంగ సవరణల ద్వారా ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మహిళలకు అవకాశం కల్పించారని,18 సంవత్సరాల వారికి ఓటు హక్కు ప్రభుత్వాన్ని ఎన్నుకునే బాధ్యత ఇచ్చారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో మహనీయుల జయంతి,వర్ధంతి ఉత్సవాలు జరుపుకునేందుకు వీలుగా,ఈ తరానికి వారి సేవలు తెలిసేలా, వారిని మార్గదర్శిగా తీసుకొని జీవితంలోముందుకు పోయేలా వారి విగ్రహాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, కూరగాయల కొమురయ్య, చిలుక రమేష్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, గంటలప్రకాష్, పుల్కం రాజు, వస్తాదు కృష్ణ,నాగుల మహేష్, ముకుంద రెడ్డి, బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**బిసి సంఘం అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్**



జమ్మికుంట, ఏప్రిల్11( ప్రజా జ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్యస్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని చౌరస్తాలో బిసి సంఘం ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా ఆ మహనీయున్ని చిత్ర పటానికి పూల మాల వేసి కేక్ కట్ చేసి ఆయన సేవలు స్మరించుకున్నారు..ఈ సందర్భంగా BC సంఘం అధ్యక్షులు మోత్కూరి శ్రీనివాస్, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణ గార్లు మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అణచివేతకు గురౌతున్న బడుగు, బలహీనవర్గాల ప్రజలకు తాను అండగా నిలిచాడు.అందరికీ చదువు ఎంతో అవసరమని పాఠశాలలను రూపొందించారని కొనియాడారు. భారత దేశ సబ్బండ కులాల సామాజిక మార్పుకోసం తన జీవితకాలాన్ని త్యాగం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.పెత్తందారీ వర్గాలను వ్యతిరేకించవలసినదిగా సామాన్యుల్ని ప్రోత్సహించాడన్నారు. సమాజంలో సగ భాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే, సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించేవారని, అందువల్ల స్త్రీలు విద్యావంతులు కావాలని నమ్మాడనీ,ఇతరులకు ఆదర్శంగా ఉండాలని ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపించారని,అందుకోసం 1948 ఆగస్టు లో బాలికల కోసం పాఠశాల స్థాపించి మొదటి మహిళ టీచర్ గా తన భార్యను తీర్చిదిద్ది దేశానికి ఆదర్శంగా నిలిచారు..ఇలా ఎన్నో కార్యక్రమాలకు గుర్తుగా సమాజంలోనీ వెనుకబడిన ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం చేసిన కృషికి వారికి 'మహాత్మ' బిరుదును కూడా ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోడేటి మదు, గొకోటి రాజు, ప్రదాన కార్యదర్శి గడ్డి గోవర్ధన్, గుండారపు సాయి,పెద్ది కుమార్, బోమ్మ శ్రీనివాస్, మొటపోతుల రాము, కల్లెం తిరుపతి రెడ్డి, జక్కు కుమారస్వామి, రావుల వేంకటేశ్ ,ఏబుషి అజయ్, మొటపోతుల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

### అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన

## మహాత్మ జ్యోతిబా పూలే 198వ, జయంతి వేడుకలు



గంభీరావుపేట ఏప్రిల్ 11 ( ప్రజా జ్యోతి): మహిళోద్ధరణకు కృషి చేసిన మహాత్మ జ్యోతిబా పూలే 198వ, జయంతి ఉత్సవాలను పే బ్యాక్ టు సొసైటీ, గంభీరావుపేట వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే గారు ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసినాడు. సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చునని ఆహ్వానించినాడు.జీవిత భాగస్వామి సావిత్రి బాయి పూలేను ప్రభావితం చేసి, ఆమెను ఉపాధ్యాయురాలిగా తీర్చి దిద్దినాడు.జ్యోతిరావ్ పూలే రచించిన రెండు ప్రసిద్ధ నవలలు షెట్కరాయచా ఆసుద్ (సాగుదారుల కొరడా) మరియు గులాంగిరి (బానిసత్వం). బొంబాయికి చెందిన తోటి సంస్కర్త అయిన విఠల్‌రావు కృష్ణాజీ వందేకర్ జ్యోతిబా పూలే కి "మహాత్మా" బిరుదునిచ్చాడు. మనమందరం ఈ జాతి నిర్మాత జయంతి అయిన నేటి నుండీ నూతన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ,ఉద్యోగ మిత్రులు అన్నారు. జ్యోతి బా పూలే గారికి ఘనంగా నివాళులు అందించినారు. ఇందులో సంటి గంగారాం, అంబటి రవీందర్, సుందరగిరి షీలా కుమార్,పంతం ప్రభాకర్, తాటిపెల్లి రాజయ్య, దోసల మధు,జీడి రవీందర్, మరాఠి అజయ్ కుమార్, బారభాను మరాఠి రాజ మల్లికార్జున్ లు పాల్గొన్నారు.



## కేశవపట్నం లో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

శంకరపట్నం, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): ముస్లింలకు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన మాసం రంజాన్ ఈ మాసం గత నెల మొదటి వారంలో ప్రారంభమై బుధవారము చంద్రవంక దర్శనంతో ముగిసింది. దీంతో ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు వ్యాప్తంగా గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నెల రోజులుగా మహమ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల మానవులను కష్టాల నుండి కాపాడేందుకు సృష్టించబడిన పవిత్ర మాసము రంజాన్ మాసం. ఈ మాసంలో ముస్లిములు రోజుకు ఐదుసార్లు నమాజుతోపాటు ప్రత్యేక ప్రార్థనలు, వేకువ జాము నుండి నీరు, ఆహారం తీసుకోకుండా కఠిన ఉపవాస దీక్షను చేసిన ముస్లిం సోదరులు చంద్రవంక దర్శనంతో పవిత్రర రంజాన్ పండగని కేశవపట్నం ఈద్గాలో నమాజ్, ప్రత్యేక ప్రార్థనలు చేసి జరుపుకున్నారు. అనంతరం హాజి (రంజాన్ ప్రత్యేక బోధకులు) అష్రాఫ్ బియాభాని పండగ విశేషాలు, జీవన విధానం, ప్రార్థన సారాంశం వంటి ప్రత్యేక బోధనలు చేశారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనము చేసుకొని పరస్పరము శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనలో కేశవపట్నం జామా మజీద్ కమిటీ అధ్యక్షుడు కాజా మోయునోద్దీన్ జాకీర్, కార్యదర్శి మోయిన్, కోశాధికారి జహంగీర్, సభ్యులు, పెద్దలు, యువకులు, పిల్లలు కలిసి పాల్గొన్నారు.

## కుటుంబంలో నలుగురు వికలాంగులే



గంభీరావుపేట ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): మండలంలోని ముల్లుపల్లె గ్రామంలోని మీద కుటుంబంలో విషాద ఛాయలు చిన్న తనంలోనే తల్లిని కోల్పోయారు. ఆమెకు నలుగురు సంతానం. వారంతా వికలాంగులే బీద కుటుంబన్నీ అల నెట్టుకుస్తున్నరు. అంతలోనే ఒక్క అమ్మాయి అనారోగ్య బారిన పడి కొంతకాలం గా మంచాన పడి ఈరోజు మృతి చెందింది. మిగిలిన వారు కూడా వికలాంగులే కావటంతో వరి కుటుంబం ఏదిక్కు లేని స్థితిలో ఉంది. కావున కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక నాయకులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.



## రంజాన్ పండుగ పర్వదినాన మసీదు అభివృద్ధి కి 21వేలు విరాళం

**మాజీ సర్పంచ్ కోడిగూటి శారద- ప్రవీణ్**

జమ్మికుంట, ఏప్రిల్11( ప్రజా జ్యోతి ): రంజాన్ వేడుకలు హుజురాబాద్ మండలం శాలపల్లి –ఇందిరానగర్ గ్రామంలో మసీదులు, ఈద్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు... పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆర్థికంగా బలోపేతం కావాలని ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ప్రార్థన చేశారు.రంజాన్ పండుగ సందర్భంగా మసీదు అభివృద్ధి కి 21వేల రూపాయల చెక్కును ముస్లిం సోదరులకు అందజేశారు.. అనంతరం మాజీ సర్పంచ్ కోడిగూటి శారద– ప్రవీణ్ దంపతులకు ముస్లిం సోదరులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు



రాయికల్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): రాయికల్ మండలం ఒడ్డెలింగపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవితో పాటు వార్డు మెంబెర్ రాజనర్సు, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న 6 గ్యారంటీల అమలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్టు తెలిపారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి టి. జీవన్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోదాసు రాజిరెడ్డి, రమేష్, రమేష్ తదితరులు వారి వెంట ఉన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) : అణగారిన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని జగిత్యాల జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ దావ వసంత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతకు గురైన బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ప్రభుత్వం స్పందించి బీసీల్లోని 112 కులాల హక్కుల కొరకు అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహ ఏర్పాటు చేయాలని సూచించారు. భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం పేద అణగారిన అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయాలను ఆచరణ నందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రఘువరణ్, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ -రంజాన్ వేడుకలు

**ఆనందోత్సాహల మధ్య రంజాన్ వేడుకలు**





జమ్మికుంట, ఏప్రిల్11(ప్రజా జ్యోతి): ఆత్మపరిశుద్ధి, పాపప్రక్షాళనం, దానధర్మాచరణము, విశ్వ మానవతా ప్రబోధము, స్నేహ సౌభాతృత్వం, శాంతి సామరస్యాలకు ప్రతీకగా జమ్మికుంట మండలంలోని బిజిగీర్ షరీఫ్ గ్రామంలో దాదాపు వేలాది ముస్లింలు గురువారం నాడు ఆనందోత్సాహల మధ్య ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు.... దివ్య ఖురాన్ అవతరించిన రంజాన్ నెలసరి రోజాలను కఠిన నియామాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో పాటించిన ముస్లింలు బుధవారం నాటి రాత్రి షవ్వాల్ నెల చంద్ర దర్శనంతో రోజాలను (ఉపవాసాలను) విరమించి రంజాన్ పండుగను సాంప్రదాయబద్దంగా జరుపుకున్నారు...పండుగా రోజున తయారు చేసిన తీపి వంటకం అయిన షిర్ ఖుర్మాను స్వీకరించిన అనంతరం నూతన వస్త్రాలు ధరించి స్థానిక ఈద్గా మైదానంలో ఈద్–ఉల్–ఫితర్ పండుగ ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు...ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ చదివి వినిపించిన ఖురాన్ లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. దాన గుణానికి నిదర్శనంగా పేదలకు ఫిత్ర వస్త్ర దానం తో పాటు షీర్ ఖుర్మా ను పంచారు.. ఇతర మతాలకు చెందిన తమ మిత్రులకు,ఇరుగు పొరుగు వారితో పరస్పరం అలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు... ఈ పండుగ సందర్భంగా పెద్దలు పిల్లలకు ఈది (నగదు రూపంలో బహుమానం) ఇవ్వడం సాంప్రదాయం...ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ తెలుపుతూ సందడిగా కనిపించారు. బిజిగిరి షరీఫ్ గ్రామ కార్యదర్శి రాజేందర్ ని శాలువతో దర్గా కమిటీ సన్మానించింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సయ్యద్ సమీర్, ఈద్గా &దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ కోశాధికారి మొహమ్మద్ మహమూద్, దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు..

## మహాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలి



- **అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
- **సామాజిక అసమానతలను తొలగించడమే పూలే ఆశయం**
- **మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 11:మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధించిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని అదనపు కలెక్టర్ తెలిపారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహనీయుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని, సమాజంలో ఉన్న దురాచారాలు తొలగించేందుకు మహనీయులు తీవ్ర కృషి చేశారని, నవ సమాజ నిర్మాణం కోసం మహనీయులు చూపిన బాటలో మనమంతా నడవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు డాక్టర్ శైలేందర్, ముస్కు ఎల్లారెడ్డి, కౌన్సిలర్లు ముస్కు నారాయణ రెడ్డి, లత జగన్మోహన్, శ్రీపాల్ తో పాటు రాయికల్ మండలంలోని పలు గ్రామాల నుండి వివిధ హోదాలో ఉన్న నాయకులు నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబా పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

జ్యోతి నగర్, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 11: మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని సమతా సైనిక దళ్, బుద్ధిష్టి సొసైటీ ఆఫ్ ఇండియా, తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి, నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. గురువారం ఎన్టిపిసి లో సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే 197 వ జయంతి వేడుకల్లో వారు పాల్గొని జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధించిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతిబా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలనీ, విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని తెలిపారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. సమాజంలో ఉన్న దురాచారాలు తొలగించేందుకు మహనీయులు తీవ్ర కృషి చేశారని, నవ సమాజ నిర్మాణం కోసం మహనీయులు చూపిన బాటలో మనమంతా నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ నాయకులు మార్షల్ దుర్గం నగేష్, చీదురు వసంతరావు దుర్గం లింగయ్య చీమల ఆనంద్, రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, నేతకానీ లహర్ సంక్షేమ సంఘం నాయకులు దుర్గం నరసయ్య, దుర్గం తిరుపతి, దుర్గం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## మాల మహానాడు ఆధ్వర్యంలోఘనంగా జ్యోతిబాపూలే198 జయంతి వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతిఏప్రిల్11 : కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోమాల మహానాడుఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలోమహాత్మాజ్యోతిబా పూలే198వజన్మదిన వేడుకలనుగురుఘనంగా నిర్వహించారుమాల మహానాడు ఆధ్వర్యంలోఅంబేద్కర్ భవనంలోచేశారుఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలోఅంబేద్కర్ విగ్రహం సమీపంలోనిర్వహించారుఆయనదేశ ప్రజలకు చేసిన సేవలనుకొనియాడారుఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిస్వీట్లు పంపిణీ చేశారుఈ కార్యక్రమంలోజెడ్పిటిసి తిరుపతిరెడ్డిఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల కన్వీనర్ దుర్గం మల్లేష్ మాల మహానాడుమండల కన్వీనర్ కాసర్ల సాంబారావు ఎంపీటీసీ మాదాసిసువర్ణ మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ తాండ్ర గోవర్ధన్ మాదాసి చందర్చెవుల రాజమల్లుమాదాసు నారాయణదాసరి రామ చంద్రంగీత రాజయ్యబందెల ఎల్లయ్యదాసరి రాజయ్యమహంకాళిదాసరి రాజేశ్వరి భారతిలతలక్ష్మి సరోజన రమ కీర్తన రజిత మన్వితసుమారు 60 మందిపాల్గొన్నారు

# జోరుగా కల్తీ ఐస్ క్రీమ్స్ దందా

- కాసుల కక్కుర్తితో ఐస్ క్రీమ్స్ కల్తీ చేస్తున్నవైనం
- పైనేమో బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీ లేబుల్స్
- ఐస్ క్రీమ్ తయారీలో విషపూరిత రసాయనాలు వాడుతున్నట్లు పోలీసుల వెల్లడి





పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ 10: ఐస్ క్రీమ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చిన్న, పెద్ద అనే తేడా లేదు. అంతా ఐస్ క్రీమ్స్ ని లైక్ చేస్తారు. పైగా ఇప్పుడు అసలే సమ్మర్. దీంతో ఐస్ క్రీమ్స్ కి మరింత డిమాండ్ పెరిగింది. మండుటెండల్లో చల్లచల్లని ఐస్ క్రీమ్ తింటే ఆ మజానే వేరు. అయితే, ఐస్ క్రీమ్ లవర్స్ జాగ్రత్త పడాల్సిందే. పిల్లలు అడిగారు కదా అని వెంటనే ఐస్ క్రీమ్ కొనిచ్చారో ఇక అంతే సంగతులు. ఐస్ క్రీమ్.. ఆరోగ్యం పాలిట శాపంగా మారుతోంది. ఎందుకంటే.. ఐస్ క్రీమ్ లను కల్తీ చేస్తున్నారు.కాసుల కక్కుర్తితో కొందరు కేటుగాళ్లు ఐస్ క్రీమ్ లను కల్తీ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి తమ జేబులు నింపుకుంటున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటించరు. అపరిశుభ్ర వాతావరణం. హానికారక, ప్రమాదకర కెమికల్స్ వినియోగం. ఇదీ చాలా చోట్ల జరుగుతున్న తంతు. పైనేమో బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీ లేబుల్స్ ఉంటాయి. లోనేమో నాసిరకపు సరుకు ఉంటుంది. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా కల్తీ చేసిన ఐస్ క్రీమ్స్ ను మార్కెట్ లో అమ్మేస్తున్నారు మోసగాళ్లు.వివిధ బ్రాండ్ల పేరుతో అమ్ముతున్న ఐస్ క్రీమ్ ల తయారీలో కేటుగాళ్లు కల్తీ చేస్తున్నారు. అక్రమార్జన కోసం వక్ర మార్గాలు పడుతున్నారు. తెలంగాణలో పలు చోట్ల కల్తీ ఐస్ క్రీమ్ ల కలకలం రేగింది. పోలీసుల దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. అపరిశుభ్ర వాతావరణంలో విషపూరిత రసాయనాలు, హానికరమైన రంగులు కలిపి ఐస్ క్రీమ్ లు తయారు చేసి మార్కెట్ లో విడుదల చేస్తున్నారు. ఇటీవల వికారాబాద్, పరిగి, తాండూర్ లో పలు ఐస్ క్రీమ్ తయారీ ఫ్యాక్టరీలను పోలీసులు సీజ్ చేశారు. అక్కడ జరుగుతున్న తంతు చూసి షాక్ అయ్యారు. ఐస్ క్రీమ్ లు కల్తీ చేస్తున్న వైనం విస్మయానికి గురయ్యారు.ఐస్ క్రీమ్ తయారీలో విషపూరిత రసాయనాలు వాడుతున్నట్లు పోలీసులు కనుగొన్నారు. ఆకర్షణీయంగా ఉంటూ మిలమిల మెరిసేందుకు కెమికల్స్ వాడుతున్నట్లు గుర్తించారు. ఈ కెమికల్స్ రక్త నాళాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని పరిశోధనలో తేలింది. ఐస్ క్రీమ్ ల తయారీలో నిర్దేశిత ప్రమాణాలు పాటించడం లేదని తనిఖీల్లో తేలింది. రూ.29లక్షల విలువ చేసే కల్తీ ఐస్ క్రీమ్స్ తో పాటు హానికరమైన రసాయనాలు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు టేస్ట్ పెరగడానికి ప్రమాదకరమైన పౌడర్ ను వాడుతున్నట్లు పోలీసుల విచారణలో తెలిసింది. ఇలా తయారు చేసిన ఐస్ క్రీమ్స్ కు బ్రాండెడ్ ఐస్ క్రీమ్ కంపెనీల లేబుల్స్ వేసి మార్కెట్ లోకి విడుదల చేసి సొమ్ము చేసుకుంటున్నారు కేటుగాళ్లు. అంతేకాదు శుభకార్యాలకు కూడా సప్లయ్ చేసి డబ్బు ఆర్జిస్తున్నారు కంత్రీగాళ్లు. ధనార్జనే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతూ కల్తీలకు పాల్పడుతున్న కొందరు నేరగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. పైగా ఆయా ఐస్ క్రీమ్ తయారీ ఫ్యాక్టరీలకు అనుమతులు కూడా లేవని పోలీసులు గుర్తించారు



# ఈద్ ముబారక్

- జిల్లాలో ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు
- మసీదుల్లో, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు
- పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్, డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి
- జిల్లాలో వేడుకల్లో పోలీసుల భారీ బందోబస్తు

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వేడుకలను నిర్వహించారు. ఈద్గాల వద్ద ముస్లిం మైనార్టీ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కాగా జగిత్యాల పట్టణంలో ముస్లిం మైనార్టీలు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణములోని నూర్ మజీద్, ఈద్గా, జామా మజీద్, ఖిల్లాతో పాటు పలు మజీద్ ల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జేవన్ రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ముస్లిం మైనార్టీ సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కోరుట్ల, మెట్ పల్లిలో ముస్లిం మైనార్టీ సోదరులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావులు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రాయికల్ మండలంలో...***

రాయికల్ : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రాయికల్ మైనార్టీ సోదరులందరూ ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెల రోజుల నుండి ఉపవాస దీక్షలు ముగిసినందున రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నమాజ్ తర్వాత ప్రతి ఒక్కరు ఆలింగం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో ముస్లింల ప్రార్థనలు



- ఘనంగా రంజాన్ వేడుకలు
- క్రమశిక్షణతో జరుపుకునే పండుగ రంజాన్.
- కఠిన ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులతోనే సాధ్యం.
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన వొడితల ప్రణవ్.

జమ్మికుంట, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి ) రంజాన్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత కఠిన ఉపవాస దీక్షలతో క్రమశిక్షణతో నియమ నిబంధనలను పాటిస్తూ రంజాన్ మాసాన్ని పవిత్ర మాసంగా పరిగణిస్తూ ప్రార్థనలు చేయడం జరుగుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు.. గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని హుజూరాబాద్ , జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆప్యాయ ఆ లింగనం చేసుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నా చిన్నతనం నుండి ముస్లిం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని, ప్రతి ముస్లిం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేయడం శుభదాయకమన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ముస్లిం సోదరులందరికీ మరొకసారి రంజాన్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, దేశిని కోటి, స్థానిక కౌన్సిలర్లు దిడ్డి రాము కుతాడి రాజయ్య మైసా మహేందర్ పాతకాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజాజ్యోతి) : భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని మన భీమారం మండలం అన్ని గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్స్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించాలని భీమారం మండల అధ్యక్షుడు బంగారు దీపక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ నిధులతో అంబేద్కర్ విగ్రహాలకు రంగులు వేయించి జయంతి కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ జయంతి ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# ఉచిత విద్య వైద్యం ప్రభుత్వం అందించాలి

ప్రజా జ్యోతి ,కరీంనగర్ బ్యూరో: ప్రభుత్వాలు విద్య వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందించాలని కరీంనగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి చేరాల మానస రెడ్డి అన్నారు గురువారం నగరంలోని ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో అందిస్తున్న పథకాలను తెలంగాణలో కనీసం పరిచయం కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టులు తాను సందర్శించానని ఆ ప్రాజెక్టు లోపల ఇష్టంగా ఉందని ఆనాడే తాను గుర్తించినట్లు తెలిపారు స్వతహాగా తాను సివిల్ ఇంజనీర్ అయినందున ఈ లోపాలను గుర్తించాలని చెప్పారు. అప్పుడు తన మాటను ఎవరు పట్టించుకోలేదని ప్రస్తుతం ఆ లోపాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేశారని అన్నారు. లోపభూయిష్టంగా ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. తాను ప్రాజెక్టు ముంపు బాధితులను కలిశానని, ఏ ఒక్క ఎంపీ అభ్యర్థి కూడా తమ సమస్యలు పట్టించుకోని పాపాన పోలేదన్నారు. ప్రస్తుత ఎంపీ సైతం తమ ను పట్టించుకోలేదని చెప్పినట్లు అన్నారు. రాజకీయాలు కుల మతాలతో ముడిపెట్టారని ఇది సరైనది కాదన్నారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని ఆ దిశగా నాయకులు కృషి చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా పాలకులు మారుతున్న తమ ఊరి సమస్యలను మాత్రం పట్టించుకున్న నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని దానిని తగ్గించేందుకు కృషి చేస్తానన్నారు ప్రతిపగల నోత్సాహిగలను ప్రోత్సహించాలన్నారు పంట పండించిన రైతు ఆ పంటకు ధరను నిర్ణయించే స్థాయికి రైతులను అభివృద్ధి చేయాలన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో కన్నబోయిన వంశీ కృష్ణ యాదవ్, పలకాల మల్లేశం కరీంనగర్ యాదవ్ సంఘం అధ్యక్షులు, యాదవ్ బండారావు మల్లయ్య చంద్రయ్య,చిలవేణి యూకేష్ యాదవ్, గొల్ల స్వామి ముదిరాజ్,మజ్జి ప్రశాంత్, మజ్జి రాకేష్,పైడిపల్లి శ్రీకాంత్,బొజ్జ రాజు తదితరులు పాల్గొన్నారు



# బీఆరెస్ పార్టీకి షాక్..

**కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**



జగిత్యాల రూరల్, ఎప్రిల్ 11, (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని 48వార్డు తారకరామనగర్ కు చెందిన బీఆరెస్ పార్టీ అధ్యక్షులు నట్టచలం విఘ్నేష్ మాజీ జడ్పిటీసీ ముస్కు ఎల్లారెడ్డితో కలిసి బుధవారం వార్డు ఇంచార్జి జిల్లా రవిందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నట్టచలం విఘ్నేష్ కు నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థి జీవన్ రెడ్డి కండువా కప్పి, కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నట్టచలం విఘ్నేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందన్నారు. వారితో పాటు 48 వార్డుకు చెందిన బీఆరెస్ మూత్ నాయకులు చింతకింది సంతోష్, రాజేష్, వెంకటెష్, యాదగిరి తదితరులు కాంగ్రెస్ లో చేరారు.

# మృతుడి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 11 : కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన మెట్టు రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు మృతుడి కుటుంబాన్ని అదే గ్రామానికి చెందినతాండ్ర రాజేష్ గురువారం రోజున పరామర్శించి సంతాపం వెలబుచ్చాడు ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు అందజేశారు ఆర్థిక సహాయం అందజేసిన తాండ్ర రాజేష్ ను గ్రామస్తులు అభినందించారు

## కొత్త ఓటరు నమోదుకు మరో అవకాశం



మొదటిపేజీ తరువాయి...


తక్షణమే పారం-6 ద్వారా సంబంధిత బీఎల్వో వద్ద కానీ. దగ్గర్లోని ఆన్ లైన్ సెంటర్లో కానీ.. https:///voters.eci.gov.in అనే వెబ్ సైట్లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే ఓటరుగా నమోదై ఉండి.. పోలింగ్ కేంద్రం తదితర మార్పులకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఓటరు జాబితా నుంచి పేర్లు తొలగింపునకు అవకాశం లేదు.

**జిల్లాలో మొత్తం 7,09,311 ఓటర్లు**

జిల్లా వ్యాప్తంగా 7,09,311 మంది ఓటర్లు ఉన్నారని ఇటీవల అధికారులు ప్రకటించారు. ఇందులో 3,40,627 మంది పురుషులు, 3,68,650 మంది స్త్రీలు, 34 మంది థర్డ్ జెండర్ లు ఉన్నారు. దివ్యాంగులు 31,954 మంది ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ఇందులో పట్టణ ప్రాంతాలలో 201, గ్రామీణ ప్రాంతాల్లో 584 కేంద్రాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
**- షేక్ యాస్మిన్ బాషా, జగిత్యాల జిల్లా కలెక్టర్**

జిల్లాలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నాము. ఇప్పటికే అన్ని గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలను సైతం నిర్వహించాము. కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 25 వరకు కొత్తగా ఓటర్ నమోదుకు అవకాశం ఇచ్చింది. 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతీ, యువకులు ఓటు హక్కు పొందాలి. ఆన్ లైన్ ద్వారా లేదా, స్థానిక బీఎల్వోలను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే పరిశీలన జరిపి అర్హులైన వారికి ఓటు హక్కు కల్పిస్తాము. ఈ అవకాశాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలి.







# భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

హుజూరాబాద్ / ప్రజాజ్యోతి : హుజరాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం పవిత్ర రంజాన వేడుకలను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఉదయం ఈద్గా, మసీదు, దర్గాల వద్దకు చేరుకొని నమాజ్, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, నాయకులు ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నా పెద్దలు మిఠాయిలు తిన్పించుకున్నారు. ఇండ్లలో ప్రత్యేకంగా తయారు చేసిన సేమియాలను పంచి పెట్టారు.

**ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలిపిన వోడితల ప్రణవ్**

గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని హుజూరాబాద్ పట్టణంలో ఈద్గా లో జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో వొడితల ప్రణవ్ పాల్గొన్నారు. ఆయనకు ముస్లీం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రార్ధనల అనంతరం ముస్లీం సోదరులను అప్యాయంగా పలుకరిస్తూ ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ... కఠోర ఉపవాస దీక్షలతో క్రమశిక్షణ, దాన ధర్మాలతో దాతృత్వం, సామూహిక ప్రార్ధనలతో ధార్మిక చింతన, ఐకమత్యం రంజాన్ పండుగ మానవళికి ఇచ్చే సందేశమని పేర్కొన్నారు. కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అని అన్నారు. ముస్లీంలకు పెద్ద పండుగ రంజాన్ అని, చిన్నా, పెద్దా భేషజం లేకుండా ఉపవాసాన్ని చేయడం గొప్ప విషయమన్నారు. తన చిన్నతనం నుంచి ముస్లీం సోదరులు జరుపుకునే రంజాన్ పండుగను దగ్గరగా ఉండి చూస్తున్నానని. ప్రతి ముస్లీం సోదరుడు తనకు ఎన్ని కష్టాలు ఉన్న రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేసి మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేయడం శుభదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిపాక శంకర్, సొల్లు బాబు, తాళ్ళపెల్లి రమేష్ గౌడ్, యేముల పుష్పలత, సొల్లు సునిత. కాజిపేట శ్రీనివాస్, బండారి సదానందం, ముస్లీం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎం దొంగ అరెస్ట్ 60 వేల నగదు ,కంటైనర్ స్వాధీనం

జమ్మికుంట, ఏప్రిల్ 11( ప్రజా జ్యోతి ) : గత నెల 18న హుజురాబాద్ కోర్టు పరిసర ప్రాంతాల్లోని ఏటీఎం ధ్వంసం చేసి డబ్బులు ఎత్తుకెళ్లిన వారిలో ఒకరిని అరెస్ట్ చేసినట్లు హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 60 వేల రూపాయల నగదును, ఒక కంటైనర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. గురువారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... మార్చి 18వ తేదీన హుజురాబాద్ కోర్టు ఆవరణలో ఉన్న ఎస్బీఐ ఏటీఎం ను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులో నుంచిరూ. 8.64 లక్షలు దొంగిలించారని తెలిపారు. బ్యాంకు వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దొంగలను పట్టుకోవడానికి నాలుగు టీమ్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిరంతరం పోలీస్ టీములు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, హైదరాబాద్ ,కామారెడ్డి తదితర ప్రాంతాల్లో పరిశోధన చేసి ఒక అవగాహనకు వచ్చి నట్లు ఆయన తెలిపారు.సీసీ ఫుటేజ్ లో లభ్యమైన ఆధారాన్ని బట్టి ఈనెల 10వ తేదీన కరీంనగర్




నుండి హైదరాబాద్ కి వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో సీసీ ఫుటేజ్ లో కనిపించిన వ్యక్తి మాదిరిగా ఉండడంతో హర్యానాకు చెందిన ముషారఫ్ అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయనను విచారించగా తప్పు ఒప్పుకొని తన సోదరుడు సంపత్, ఢిల్లీకి చెందిన ఆఫ్తాబ్ ఉత్తరప్రదేశ్ కు చెందిన సాజిద్ హర్యానాకు చెందిన ఫరీద్ లతో కలిసి ఈ పని చేసినట్లు తెలిపారు. రాజస్థాన్ కు చెందిన తారీఫ్ రోడ్ వేస్ కు చెందిన కంటైనర్ తో ఈ దొంగతనాలు చేసే వాళ్ళని తెలిపారు... గురువారం ముషారఫ్ ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 60 వేల నగదును కంటైనర్ (ఆర్జె 11 జీబీ 73 70) ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు . పరారీలో ఉన్న మిగతా వారి కోసం అన్వేషణ చేస్తున్నట్లు తెలిపారు.

**పోలీస్ టీంకు ఏసీపీ ప్రశంసలు..**

ఏటీఎం దొంగలను పట్టుకునేందుకు సీసీ ఫుటేజ్ ల ఆధారంగా తీవ్రంగా శ్రమించిన పోలీసు టీములను హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్ ఎస్సై సాంబయ్య గౌడ్ రాజేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మోహన్, కానిస్టేబుళ్లు అవినాష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు..

# మోదీతోనే దేశానికి రక్ష



మొదటిపేజీ తరువాయి..

చేయించానని చెప్పారు. అట్లాంటప్పుడు బీఆర్ఎస్ అభ్యర్ధి వినోద్ కుమార్ వాటికి ఏ విధంగా నిధులు తెచ్చారో, ఆయనెలా ప్రారంభించారో సమాధానం చెప్పాలన్నారు. ఇక్కడున్న కాంగ్రెస్ నేతకు మంత్రి పదవి రాగానే అహంకారంతో మిడిసిపడుతున్నారని మండిపడ్డ బండి సంజయ్ గత ఐదేళ్లలో కరీంనగర్ ప్రజలు కష్టాల్లో ఉంటే ఏనాడైనా వారికి అండగా ఉంటూ పోరాటాం చేశారా? అని ప్రశ్నించారు. కొద్ది సేపటి క్రితం కరీంనగర్ లోని రంగినేని గార్డెన్ లో జరిగిన 'కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు, సమన్వయ కర్తల సమావేశం' బండి సంజయ్ పాల్గొని ప్రసంగిస్తూ ఈసారి ప్రతి పోలింగ్ బూత్ లో ప్రతి వ్యక్తితో ఓటేయించాలి. 100 శాతం ఓటింగ్ కావాలి. అందులో పువ్వు గుర్తుపై ఓటేసేలా చూడాలి. కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. ఓటింగ్ శాతం తగ్గుతుందని దుష్ప్రచారం చేస్తున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ లో కూడా మెజారిటీ కార్యకర్తలు ఈసారి మోదీ గెలవాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే మోదీతోనే దేశానికి రక్ష అని అందరూ భావిస్తున్నారు. బంపర్ మెజారటీ తథ్యం. బీఆర్ఎస్ విషయాని కొస్తే... ఆ పార్టీకి క్యాడరే కరువైందన్నారు. ఈ మధ్య బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్ధి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గఅభివృద్ధి అంతా తానే చేసినట్లు చెప్పుకుంటున్నడు. చివరకు కరీంనగర్ నుండి వరంగల్ రోడ్డు, కరీంనగర్ నుండి జగిత్యాల, ఎల్కతుర్తి నుండి సిద్దిపేట, తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ నిధులు కూడా ఆయనే తెచ్చిండట... నేనడుగుతున్న.. కరీంనగర్ నుండి వరంగల్ రోడ్డుతోపాటు ఎల్కతుర్తి నుండి సిద్దిపేట 4 లేన్ పనులను నేను ఎంపీగా ఉన్నప్పుడే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. నేను ఎంపీగా ఉన్నప్పుడే నిధులు మంజూరయ్యాయి. అట్లాగే నేను ఎంపీగా ఉన్నప్పుడే సేతు బంధన్ స్కీం మొదలైంది. తీగలగుట్టపల్లి ఆర్వోబీకి నిధులిస్తామని కేసీఆర్ ప్రభుత్వం మాట తప్పితే... నేను ఎంపీగా ఉన్నప్పుడే ఏడాది కింద వచ్చిన సేతు బంధన్ స్కీం కిందకు ఆర్వోబీని తీసుకొచ్చి నిధులు మంజూరు చేయించిన... నేను ఎంపీగా ఉన్నప్పుడే కరీంనగర్ రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ పనులను శరవేగంగా చేయిస్తున్న... మరి ఆయన ఎట్లా నిధులు తీసుకొచ్చిండో.. ఎట్లా పనులు ప్రారంభించిండో సమాధానం చెప్పాలి... అసలు ఆయన లేఖలు రాయడం తప్ప సాధించిందేమిటో చెప్పాలి... వినోద్ కుమార్ తీరు ఎట్లా ఉందంటే... చార్మినార్, గొల్కొండ కూడా నేనే కట్టించిన అని చెప్పినా ఆశ్చర్యం లేదు..ఇగ కాంగ్రెసాయన మంత్రి పదవి రాంగనే ఎగిసి ఎగిసి పడుతున్నడు. అధికారం రాంగనే చీదరించుకోవడం, అహంకారంతో మాట్లాడుతున్నడు... గత ఐదేళ్లలో ఆయన ప్రజల కోసం ఏం చేసిండు? ప్రజలు కేసీఆర్ పాలనలో అల్లాడుతుంటే ఎన్నడైనా పోరాటాలు చేశారా? వాళ్లకు అండగా నిలిచారా?... పోనీ ఆయన ఎంపీగా ఉన్న టైంలో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను తీసుకొచ్చి ప్రారంభోత్సవాలు చేయించారా?... సమాధానం చెప్పాలి. కరీంనగర్ పార్లమెంట్ లో బీజేపీ బంపర్ మెజారిటీతో గెలవడం ఖాయమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండో స్థానం కోసమే పోటీ పడుతున్నయ్. ఎందుకంటే రెండో ప్లేస్ కూడా రాకుంటే ఇజ్జత్ పోతదనే భయం ఆ పార్టీలకు పట్టుకుంది. కాబట్టి బీజేపీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి 6 గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ చేసిన మోసాలను, గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలను ప్రజలకు వివరించాలి. బీజేపీని కనీవినీ ఎరగని మెజారిటీతో గెలిపించాలి.